ప్రజాశక్తి
శనివారం 2 ఆగస్టు 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

'స్మార్ట్' దోపిడీ

- అసలు కన్నా కొసరు ఎక్కువ
- భారీ స్థాయిలో విద్యుత్ బిల్లులు
- లబోదిబోమంటున్న షాపుల నిర్వాహకులు





ప్రజాశక్తి-విజయవాడ

'స్మార్ట్' దోపిడీ చిన్న వృత్తులు, వ్యాపార, వాణిజ్య, ఇతర కుటీర పరిశ్రమల్లో మొదలైంది. అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్న విద్యుత్ బిల్లులకు వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ బిగించిన తరువాత వస్తున్న బిల్లుకు, అంతక ముందున్న బిల్లుకు పొంతన ఉండటం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా వినియోగించిన విద్యుత్ ఛార్జీకన్నా కొసర వడ్డన అధికంగా ఉంటుంది. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు ఇలా పలు రూపాల్లో బిల్లులు అధిక మొత్తంలో వస్తున్నాయి. గవర్నర్‌పేటలోని హెల్ప్ హాస్పిటల్ ఏరియాలోని పలు వీధుల్లో నిర్వహిస్తున్న బ్యాటరీ షాపులు, వాటర్ సర్వీసింగ్ పాయింట్స్, టైర్ల కొట్లు, ఇనుప స్క్రాప్ కొట్లు, బైక్ రిపేరు షాపులు ఇలా పలు రకాల షాపులకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్మార్ట్‌మీటర్లను పరిశీలించగా సగటున మూడు వందల నుంచి నాలుగైదు వందలు, ఆపైన కూడా విద్యుత్ బిల్లులు అదనంగా వస్తున్నాయని ప్రతి వినియోగదారుడి నుంచి వ్యక్తమవుతుంది. అక్కడక్కడ స్మార్ట్ మీటర్ బిగించని షాపులకు కూడా అదనపు లోడ్ పేరుతో ఛార్జీలు వసూలు చేస్తున్నారు. రకరకాల చేతి వృత్తులు, చిన్న వ్యాపారాల ద్వారా వచ్చే రాబడి పెరగకపోయినా విద్యుత్ బిల్లులు దగ్గర నుంచి సరుకులు, అద్దెలు, ఇతర ఖర్చులు తడిసి మోపెడుతున్నాయి. ఇలాగైతే షాపులు నిర్వహించడం కష్టమేనని ప్రభుత్వాల విధానాలపై విద్యుత్ వినియోగదారులు మండిపడుతున్నారు.

హెల్ప్ హాస్పిటల్ దగ్గరలోని కస్తూవారి వీధిలో పసుపులేటి ఏసు అద్దెకు తీసుకొని చిన్నపాటి స్క్రాప్ బిజినెస్ షాపు నిర్వహిస్తున్నాడు. షాపుకు (విద్యుత్ సర్వీసు నెంబర్ 6423314045205) ఐదు మాసాల క్రితమే స్మార్ట్ మీటర్ బిగించారు. అయితే ఈ షాపుకు సంబంధించి మే 5వ తేదీన వచ్చిన బిల్లును పరిశీలిస్తే బిల్లు మొత్తం రూ.775. కానీ వాస్తవ విద్యుత్ (మిగతా 2లో)

బ్యారేజీ వద్ద వరద తగ్గుముఖం

- ఇన్‌ఫ్లో 2,07,201, అవుట్ ఫ్లో 1,89,625 క్యూసెక్కులు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానది వరద తగ్గుముఖం పట్టింది. శుక్రవారం రాత్రికి పులిచింతల ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజీకి ఇన్‌ఫ్లో 2,07,201 క్యూసెక్కుల వరద నీరు కొనసాగింది. దీంతో ప్రకాశం బ్యారేజీ 70 గేట్లలో ఐదు గేట్లను ఐదు అడుగులు, 65 గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి 1,89,625 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. కృష్ణా ఈస్ట్రన్ కెనాల్ నుంచి 10,271, కృష్ణా వెస్ట్రన్ మెయిన్ కెనాల్ ద్వారా 7,105 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్ ద్వారా 200 క్యూసెక్కులను విడుదల చేశారు. డెల్టా కాలువల ద్వారా మొత్తం 17,576 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రధాన జలాశయాలు నిండుకుండల్లా మారిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వచ్చిన వరద జలాలను వచ్చినట్లుగానే దిగువకు విడుదల చేస్తున్నారని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. దీంతో పులిచింతల ప్రాజెక్టుకు రెండు రోజులుగా వరద తాకిడి పెరిగింది. పులిచింతల ప్రాజెక్టు ఎనిమిది గేట్ల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్న క్రమంలో బ్యారేజీ వద్ద నీటిమట్టం 12 అడుగులకు చేరింది. బ్యారేజీ వద్దకు వచ్చిన వరద ప్రవాహాన్ని వచ్చినట్లుగానే సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కృష్ణా నదికి వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

లంక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి 5లో

యూరియా కొరతతో రైతుల ఆందోళన 7లో

ఆటోమ్యుటేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఆటోమ్యుటేషన్‌తో రిజిస్ట్రేషన్ సేవలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

ఆటోమ్యుటేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని, కొత్త విధానంలో ఒకే రోజు ఒకే చోట తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటోమ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో విజయవాడ గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న ప్రక్రియను కలెక్టర్ డా.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్యలక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ ప్రక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికెట్ జనరేట్ అయినంత వరకు ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్రక్రియ అరగంటలోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత మునిసిపల్ రికార్డుల్లో యజమాని పేరు మారాలంటే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడం, అక్కడ ఆ ప్రక్రియ పూర్తికి కూడా కొంత సమయం పట్టడం జరుగుతుండేదని.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ఆటో మ్యుటేషన్ వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుందని.. మునిసిపల్ డేటా బేస్‌లో ఆటోమేటిక్‌గా యజమాని పేరు (మిగతా 2లో)

అప్రకటిత ఎమర్జెన్సీతో స్వేచ్ఛకు విఘాతం

- న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ వ్యాఖ్య
- మోటూరు హనుమంతరావు స్మారకోపన్యాసంలో మోడీ ప్రభుత్వంపై విమర్శలు
- ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్‌డిఎ పాలనలో అమలవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీతో స్వేచ్ఛకు విఘాతం ఏర్పడిందని న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ అన్నారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉపన్యాసం చేశారు. 'ప్రజాస్వామ్యం -పత్రికా స్వేచ్ఛ' అంశంపై ప్రబీర్ పురకాయస్థ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ఆధ్వర్యంలో ముగ్గురు ఉత్తమ జర్నలిస్టులకు అవార్డు ప్రదానోత్సవ సభ జరిగింది. సభకు ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ అధ్యక్షత వహించారు. గిరిజన ప్రాంతాల్లో సమస్యలపై అనేక కథనాలు రాసిన శ్రీకాకుళం జిల్లా మురియాపుట్టి ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావుకు మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును ప్రభీర్ పుర్కాయస్థ ప్రదానం చేశారు. వి.ఆర్.బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన ఎం.శివాజీ (ప్రజాశక్తి బ్యూరో), కోనసీమ జిల్లా రాజోలు ప్రజాశక్తి విలేకరి పి.రాజశేఖర్‌కు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ప్రముఖ జర్నలిస్టులు తెలకపల్లి రవి, నల్లి ధర్మారావు, బి.తులసీదాస్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రబీర్ పురకాయస్థ మాట్లాడుతూ దేశంలో 1975లో విధించిన ఎమర్జెన్సీ కంటే ప్రస్తుతం అమలులో ఉన్న అప్రకటిత ఎమర్జెన్సీ వల్ల భావప్రకటనా స్వేచ్ఛకు విఘాతం ఏర్పడిందన్నారు. అస్సాంలో శరణార్థుల ఏరివేత పేరుతో జరుగుతున్న అరాచకంపై (మిగతా 2లో)

సభలో మాట్లాడుతున్న న్యూస్‌క్లిక్ చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి

'స్మార్ట్' దోపిడీ

వినియోగించుకున్నందుకు (మినిమం యనర్జీ ఛార్జీ) రూ.210 మాత్రమే. రూ.565 వివిధ రూపాల్లో అదనంగా వేసిన బిల్లును వినియోగదారుడు చెల్లించక తప్పలేదు. ఈ బిల్లులో ఫిక్స్‌డ్ చార్జెస్ కింద రూ.300, కష్టమర్ చార్జీలు రూ.30, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూపంలో రూ.39, ట్రూ అప్ ((34/36) కింద రూ.138.81, ఎఫ్‌పిపిసిఎ ఛార్జెస్ (06.09/22) రూ.215, మరో ఎఫ్‌పిపిసిఎ ఛార్జెస్ (06/23) రూ.8.18, ఎఫ్‌పిపిసిఎ ఛార్జెస్ (03/25) రూ.13.20తో కలిసి చివరకు బిల్లు మొత్తం రూ.956 రాగా, దీనిలో ఎరియర్స్ పేరుతో రూ.181 మినహాయించుకుని మిగిలిన రూ.775 చెల్లించాలని బిల్లు చేతికిచ్చారు. ఈ బిల్లును పరిశీలించుకున్న సదరు వినియోగదారుడు అవాక్కవాల్సి వచ్చింది. వాస్తవంగా ఇతని షాపులో ఒక ట్యూబ్‌లైట్, ఫ్యాన్ మాత్రమే ఉంటుంది. షాపు మూసివేసి వెళ్లిన తరువాత ఇంటి యజమాని వద్ద తాళం తీసుకొని బయట ఉన్న బోర్డులో స్మార్ట్‌మీటర్‌ను ఏర్పాటు చేసి వెళ్లారని ఏసు తెలిపాడు. షాపుకు ఎదురుగా ఇతని మరో షాపుకు మినిమం రూ.180 నుంచి రూ.200 బిల్లు వచ్చేది కాస్త ప్రస్తుతం 400 వస్తుందని, కేవలం 30 నుంచి 35 యూనిట్లు మాత్రమే వాడకం ఉంటుందని తెలిపాడు. అలాగే ఎస్‌కె తాజుద్దీన్‌కి చెందిన బైక్ మెకానిక్ షాపుకు (సర్వీసు నెంబర్ 6423313079526) (త్రీఫేజ్) స్మార్ట్ మీటర్ కాకపోయినా అదనపు లోడు పేరుతో పెద్ద మొత్తంలో అదనంగా వసూలు చేశారు. అయితే ప్రతి నెలా బిల్లు పెరుగుతూ వస్తోంది. ఇదే షాపుకు ఈ ఏడాది జూన్ 10న రూ.6,414 బిల్లు రాగా గతేడాది జూన్ 15న రూ.3,550 బిల్లు వచ్చింది. వినియోగించుకున్న ఛార్జీకన్నా వివిధ రూపాల్లో అదనపు వడ్డన ఎక్కువైందని, రూ.4 వేలు బిల్లు వస్తే, అదనపు లోడు పేరుతో మరో రూ.2 వేలు అదనంగా ఛార్జీ వేశారని తాజుద్దీన్ తెలిపాడు. అలాగే ఇదే ప్రాంతానికి చెందిన శేఖర్ బైక్ సర్వీసు పాయింట్‌తో పాటు వాటర్ సర్వీసింగ్ పాయింట్ కూడా ఏడాదిన్నర నుంచి నడుపుతున్నాడు. అయితే ఇతనికి ముందు వేరే అతను ఈ షాపులో బిర్యానీ పాయింట్ నడిపాడు. బిర్యానీ పాయింట్ నడిపిన సమయంలో రూ.25 వేల నుంచి 30 వేల వరకు కూడా బిల్లు వచ్చేదని, కానీ ఏడాదిన్నర నుంచి తాను వాటర్‌సర్వీసు పాయింట్‌ను రన్ చేస్తుంటే రూ.ఆరు వేల వరకు బిల్లు వస్తుందని శేఖర్ తెలిపాడు. గతంలో ఇదే షాపుకు రూ.1500 నుంచి 1800 విద్యుత్ బిల్లు వచ్చేదని, ప్రస్తుతం స్మార్ట్ మీటర్ బిగించిన తరువాత ఏకంగా ఆరు వేల వరకు బిల్లు వస్తుంటే ఏమి చేయాలో అర్థం కావడం లేదని, ఎలక్ట్రిసిటీ వారిని అడుగుతుంట వైర్ పోయిందని, మీటర్ కాలిందంటూ ఏవేవో సాకులు చెబుతున్నారని, అయినా విద్యుత్ సిబ్బంది వచ్చి సరి చేసిందని లేదని తెలిపాడు. వ్యాపారం లేకపోయినా వేలకు వేలు బిల్లులు మాత్రం చెల్లించక తప్పడం లేదని వాపోయాడు. గవర్నర్‌పేట పరిధిలో ఏ చిరు వ్యాపారిని కదిలించినా స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత అధికంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని, ఇలాగైతే వ్యాపారాలు మూసి వేయాల్సిందేనని వాపోతున్నారు.

APCPDCL
ELECTRICITY BILL CUM NOTICE
(As Per APERC REG.NO.5 of 2004)
CIRCLE NTR
BILL DATE 05-05-25 17:36
BILL NUMBER 2303
K VENKATESWARA RAO
USC NO 6423314045205
SECTION GOVERNORPE
DISTRIBUTION 14 GOVERNO
SBM ID P6423AA-10504
MACHINE CODE NA
DTR Code 30142113012З
METER NO
Bill Method S Manual
CONTRACTED LOAD 3.48KW
CONNECTED LOAD 3.48KW
CATEGORY DESC COMMERCIAL
CAT:2 SUB CAT:1 PH :1
PRESENT PREVIOUS
MTR STATUS 01 01
KWH 187 148
KVAH 0 0
SOLAR 0 0
BILLING PERIOD Apr 25 May 25
BILLED UNITS 39 Kwh/0 Kvah
AVERAGE UNITS 36
Bill Type KWH BILLING
MIN/ENERGY CHRGS 210.60
FIXED CHARGES 300.00
CUSTOMER CHARGES 30.00
ELECTRICITY DUTY 39.00
TRUE-UP (34/36) 138.81
FPPCA Charges (06.09/22) 215.95
FPPCA Charges (06/23) 8.78
FPPCA Charges (03/25) 13.20
Loss/Gain (+/-) -0.34
GOVT SUBSIDY 0.00
BILL AMT 956.00
ARREARS -181.00
TOTAL DUE 775.00
DueDate/Arr.Pending 20/May/2025
DISCONNECTION DATE 05/Jun/2025
LAST PAID :929.00 on 06-04-25
SD Available 3200.00

ఏసుకు వచ్చిన విద్యుత్ బిల్లు

అప్రకటిత ఎమర్జెన్సీతో స్వేచ్ఛకు విఘాతం

ఎవ్వరూ మాట్లాడటం లేదన్నారు. జాతీయ ఉద్యమంలో కుల, మత, వర్ణ వివక్ష లేకుండా ప్రజలు, నాయకులంతా పాల్గొన్నారని, కానీ నేడు దేశంలో మత ప్రాతిపదికన అంతరాలు పెంచుతున్నారని చెప్పారు. మనుస్మృతి ఆధారంగా దేశంలోని పాలకులు రాజ్యం ఏలుతున్నారని అన్నారు. ఎఐ టెక్నాలజీ వల్ల దేశం తిరోగమనం అవుతుందన్నారు. శాస్త్రవేత్తలకు కూడా సామాజిక బాధ్యత ఉండాలన్నారు. మోడీ పాలనపై మీడియాలో వ్యతిరేక కామెంట్స్, కార్టూన్స్ వచ్చినా భరించలేకపోతున్నారని చెప్పారు. యువతకు సాంకేతికంగా నైపుణ్యాను పెంపొందించుకోవాలన్నారు. ప్రజల మధ్య సోదరభావం పెరగాలని, ఒకరికొకరు తోడ్పాటును అందించుకునేలా ప్రజలను సన్మార్గంలో నడిపించాల్సిన పాలకులు మతతత్వం పేరుతో విభజనకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం ద్వారానే దేశం ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని, అలాంటి రంగాన్ని మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సాంకేతికంగా వస్తున్న మార్పులతో ఆర్థిక వ్యవస్థ పురోగమించాలని కానీ ఆశించిన స్థాయిలో పురోగమనం లేదన్నారు.

ప్రెస్ అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాశక్తి లాంటి దినపత్రికలు వార్తలతో పాటు పర్సెప్షన్ కూడిన విశ్లేషణలు కూడా క్లుప్తంగా వివరించాలన్నారు. మీడియాలో కూడా భిన్నాభిప్రాయాలకు అవకాశం ఉండాలన్నారు. నిజాయితీతో పనిచేసే ప్రజాశక్తి దినపత్రిక సోషల్ మీడియా వేదికలను కూడా ఉపయోగించుకుని మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో రైతులు, కౌలు రైతులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఆశాలు, శ్రామికులు, పీడిత వర్గాల ప్రజల సమస్యలను ప్రజాశక్తి మాత్రమే ప్రతిబింభిస్తుందన్నారు. కరేడులో జరుగుతున్న భూ సేకరణ సభలో జిల్లా కలెక్టర్‌కు కేవలం ముగ్గురు రైతులు మాత్రమే అంగీకారం తెలిపితే అందరూ అంగీకారం తెలిపినట్లు ఇతర మీడియాలో రాగా ప్రజాశక్తిలోనే వాస్తవాలు వచ్చాయని తెలిపారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాగతాలను మీడియా సరిగా కవర్ చేయడంలేదని ప్రజాశక్తి కచ్చితత్వంతో కవర్ చేస్తుందని వివరించారు. ప్రజాశక్తి పూర్వ సంపాదకులు, ఉత్తమ జర్నలిస్టు జ్యూరీ కమిటీ చైర్మన్ తెలకపల్లి రవి మాట్లాడుతూ ఏడాదిన్నర క్రితం వరకు వైసిపి ప్రభుత్వంలో అప్రకటిత ఎమర్జెన్సీ విధించారని టిడిపి నాయకులు ఆరోపించగా ఇప్పుడు వైసిపి అధినేత జగన్ టిడిపి ప్రభుత్వం ఎమర్జెన్సీ రోజులు తలపించేలా పాలన ఉందని చెబుతున్నారని అన్నారు. దేశం మొత్తం ఎన్‌డిఎ పాలనలో 11 ఏళ్ల నుంచి అప్రకటిత ఎమర్జెన్సీ అమలు అవుతోందన్నారు. అనంతరం జర్నలిస్టులు నల్లి ధర్మారావు, ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్, ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర విభజన తరువాత తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన నవ తెలంగాణ పత్రిక ఎడిటర్ రమేష్, సిజిఎం ప్రభాకర్ ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో కూడిన సందేశాన్ని పంపారు. వారి సందేశాన్ని ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్ చదివి వినిపించారు.

ఆటోమ్యుటేషన్‌తో రిజిస్ట్రేషన్ సేవలు

మారిపోతుందని వివరించారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. డాక్యుమెంటేషన్ వర్క్ తగ్గడమే కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందుతాయన్నారు. రిజిస్ట్రేషన్, మునిసిపల్ డిపార్టుమెంట్ల డేటాబేస్ అనుసంధానంతో సరళీకృత సేవలు లభిస్తాయన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ అర్బన్ పరిధిలోని నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ ఈ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. 64 డివిజన్ల ప్రజలు అవగాహన పెంచుకొని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ.రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు ఎండీ ఆరిఫ్, కె.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

We, PARIMISETTY NAGA TEJO YASWANTH BABU, VIJAYA LAKSHMI GADDAM changing the Name of our minor Child **PARIMISETTY VADASRITH BABU, S/o. PARIMISETTY NAGA TEJO YASWANTH BABU (old name),** Resident of #6-153/4, BMPS Road, Prasadampadu, Vijayawada Rural, NTR District, Andhra Pradesh - 521108. We have changed our Minor Child Name as **VEDASRITH BABU PARIMISETTY , S/o. PARIMISETTY NAGA TEJO YASWANTH BABU (new name)**. Hereafter his name is known as **VEDASRITH BABU PARIMISETTY , S/o. PARIMISETTY NAGA TEJO YASWANTH BABU.**

CHANGE OF NAME

I, DAMMALAPTI VENKATA KRISHNA RAO S/o. RAGHUNADHA (old name) Resident of D.No.1-49, Gottumukkala, NTR District, Andhra Pradesh-521180. My Name has been changed to **DAMMALAPTI VENKATA RAO S/o. RAGHUNADHA (New name)**. Hereafter my name is known as **DAMMALAPTI VENKATA RAO S/o. RAGHUNADHA.**

IN THE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE: KRISHNA AT NANDIGAMA
O.S. No. 16 OF 2024
Between:
Nettem Him Bindu ....Plaintiff
AND
Rayala Dakshayani and others .....Defendants
To
D-6. Mr. Shaik Masthan, S/o Sattar, Aged 51 yrs., Occupation: Business, R/o D.No: 5-145, Ketanakonda Village, Ibrahimpatnam Mandal, NTR District, Andhra Pradesh.
You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on 14-08-2025 at 10-30 O' clock in the fore noon to show cause of against the suit failing which the said Suit will be heard and determined exparte.
By Order of the Hon'ble Court
PINGALI NARASIMHA RAO,
CH. R.K.P. SARMA,
ADVOCATES, NANDIGAMA.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 46/2025
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Kandi Venkata Lakshmi & Others
...Opponents
Notice to Opponent No. 5
1. Barre Kiran, S/o. Nagabhushanam, R/o. D. No: 32-42-34, Gulab Mohiddin Nagar, Machavaram, Vijayawada. NTR District.
(Opponent No.5)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 22-08-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on 22-08-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 22-08-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 89/2024
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer, Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Kilari Ravi & Others
...Opponents
Notice to Opponents 3 & 4
1. Indupalli Suresh Kumar, S/o. Srinivasa Rao, R/o. D. No. 52-117-9B, NTR Colony, Near NTR Health Hospital, Vijayawada, NTR District.
(Opponent No.3)
2. Koduru Chandra Sekhar, S/o. Satyanarayana, R/o. Flat No. TF-1, Hari Haron Hights, Murali Nagar, Vijayawada, NTR District
(Opponent No.4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 22-08-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on 22-08-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 22-08-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 185/2024
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Vempati Narasimha Rao & Others
...Opponents
Notice to Opponents 3, 4, 5 & 7
1. Suvvari Govinda Rao, S/o. Krishna Murthy, R/o. Q. No. E-10, Genco Colony, SLBHES, Eegalapenta, Srisailam, Kurnool District.
(Opponent No.3)
2. Billa Sandeep Kumar, S/o. Anand, Assistant Engineer, Employee ID No. 01076082, TS GENCO, Srisailam Left Bank, Srisailam, Kurnool District.
(Opponent No.4)
3. Vinjamuri Ramesh Babu, S/o. Shantha Kumar, R/o Q. No: G-233, B. Colony, NTTPS, Ibrahimpatnam, NTR District.
(Opponent No.5)
4. Chekuri Ramesh, S/o. Eswara Rao, R/o. D. No: 33-124/5, New B Colony, Ud/Ld 460 VTPS, Ibrahimpatnam, NTR District
(Opponent No.7)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 22-08-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 22-08-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 22-08-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 42/2025
Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager, Governorpeta Branch, Vijayawada.
...Disputant
And
Kilari Ravi & Others
...Opponents
Notice to Opponents 3 & 4
1. Indupalli Suresh Kumar, S/o. Srinivasa Rao, R/o. D. No. 52-117 -9B, NTR Colony, Near NTR Health Hospital, Vijayawada, NTR District.
(Opponent No.3)
2. Koduru Chandra Sekhar, S/o. Satyanarayana, R/o. Flat No. TF-1, Hari Haron Hights, Murali Nagar, Vijayawada, NTR District
(Opponent No.4)
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 22-08-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 22-08-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 22-08-2025
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

బెరాకా మినిస్ట్రీస్ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బెరాకా మినిస్ట్రీస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని జిల్లా ఇంచార్జి కలక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. బెరకా మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యం లో విద్య కొరకు 23 మంది విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు, వైద్య సహాయం నిమిత్తం అవసరమయ్యే ఖర్చుల నిమిత్తం 7,70,502 ల చెక్ ను బాధితులకు జిల్లా ఇంచార్జి కలక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచన విధానం పి-4 లక్ష్యనికి అనుగుణంగా బెరాకా మినిస్ట్రీస్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయం అని కొనియాడారు. అలాగే భవిష్యత్తులో కూడా మరింత మందికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. బెరాకా మినిస్ట్రీస్, అధ్యక్షుడు బి.ఎస్. కిరణ్ పాల్, వైస్ ప్రెసిడెంట్ తిరుమాని వెంకటేశ్వర రావు మెంబెర్ తుమ్మల శివ ప్రసాద్, నాగిశెట్టి దానీయులు ,లోగిశెట్టి స్వామి, పడమటి నాగరాజు పాల్గొన్నారు .

చెక్కును అందిస్తున్న ఇన్ఛార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

పింఛను కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు, వికలాంగులు

పింఛను కావాలంటే సచివాలయం వద్దకు రండి

- వృద్ధులు, వికలాంగుల ఇబ్బందులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సామాజిక పెన్షన్లు తీసుకునే వాళ్ళందరూ సచివాలయం దగ్గరికి రావాలని సిబ్బంది చెప్పడంతో లబ్ధిదారులు ఒక్కొక్కళ్ళు మచిలీపట్నం 10 డివిజన్ సచివాలయం దగ్గర చేరుకున్నారు. పెన్షన్ కార్యక్రమంను ప్రతి నెల ఒకటో తేదీన సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పంపిణీ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినా 10వ డివిజన్లో సచివాలయం సిబ్బంది పనితీరు మాత్రం దీనికి విరుద్ధంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ కోసం సచివాలయం వద్దకు చేరుకోవడానికి వద్ధులు వికలాంగులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

పోలీస్‌స్టేషన్ పరిధిలో వివరాలు తెలుసుకుంటున్న డిఎస్‌పి

పోలీస్‌స్టేషన్‌కు వచ్చేవారిపట్ల మర్యాదగా వ్యవహరించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-పామర్రు : పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను సిబ్బంది గౌరవించి వారికి సహకరించాలని గుడివాడ డి.ఎస్.పి వి.ధీరజ్ వినీల్ అన్నారు. శుక్రవారం పామర్రు పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా స్టేషన్లో ఉన్న కేసులరికార్డులు తనిఖీ చేశారు. యాక్సిడెంట్ అయిన వాహనాలను రికార్డులు పరిశీలించిన అనంతరం వారికి తిరిగి ఇవ్వమని సూచించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే వారి పట్ల గౌరవంగా వుంటూ వారి సమస్యలను త్వరతగతిన పరిష్కారించి న్యాయం చేయాలని అన్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాన్ని, పామర్రు మండల చిత్రపటాన్ని, పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. సిబ్బంది విధుల పట్ల ఆయన సంతప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పామర్రు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. సుబాకర్, ఎస్సై వి. రాజేంద్రప్రసాద్, రైటర్ శివయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

4న మండలి శతజయంతి వేడుకలు

- హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈ నెల నాలుగో తేదీన విజయవాడలో జరిగే ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకష్ణారావు శతజయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. నాలుగో తేదీ సాయంత్రం 5 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ ప్రారంభ సభ జరుగుతుందని, ఇందుకోసం విస్తత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వెంకట కష్ణారావు శతజయంతి సందర్భంగా ఏ లైట్ హౌస్ ఇన్ ది స్టోర్ము పుస్తకం ఆవిష్కరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు వివిధ రంగాల ప్రముఖులు విచ్చేయుచున్నట్లు బుద్ధ ప్రసాద్ చెప్పారు.

ప్రేమ వ్యవహారంలో కాల్‌డేటా బయటపెట్టాలి : పేర్ని

మాట్లాడుతున్న పేర్ని నాని

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కనుసన్నలలో ఆయన ముఖ్య అనుచరుడు సుబ్రహ్మణ్యం నడుస్తూ మీగొడవల్లోకి తనను, తన కుమారుడిని ఎందుకు లాగుతున్నారో అర్థంకావట్లేదని జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం మచిలీపట్నంలో పత్రికలతో మాట్లాడుతూ టిడిపి నాయకుడు సుబ్రహ్మణ్యం కుమారుడు ఒక ఆడపిల్లకు మాయ మాటలు చెప్పి ఎక్కడికో తీసుకెళ్లి తాళి కడితే విడదీసిన నువ్వు, రాజకీయంగా ఎదుర్కోలేక కులాల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొడుతున్నారని, మంత్రి ముఖ్య అనుచరుడునని తనకు తానుగా ఎక్కువగా ఊహించుకుంటున్నాడని మండిపడ్డాడు. కూతురు కనబడుటలేదని తల్లితండ్రులు ఫిర్యాదు చేస్తే మచిలీపట్నంలోని సూపర్ కాప్, సుబ్రహ్మణ్యం భువనేశ్వర్ వెళ్ళి అమ్మాయిని తీసుకొని నేరుగా మచిలీపట్నం రాకుండా హైదరాబాదు వెళ్ళింది నిజమా కాదా అని ప్రశ్నించారు. మచిలీపట్నం నుండి భువనేశ్వర్ లో అమ్మాయి అబ్బాయి ఉన్న హెూటల్ కి కారులో వెళ్లిన మీరు హైదరాబాద్ వెళ్ళి అక్కడ నుండి ఐదు నక్షత్రాల హెూటల్ నోవాటెల్ కి వెళ్ళింది నిజం కదా, అక్కడ కొల్లు రవీంద్ర మాట్లాడటం నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో గత 15 రోజుల నుంచి మంత్రి కొల్లు రవీంద్ర అతని అనుచరులు, పిఏలు, గన్మెన్ల కాల్ డేటా పోలీసులు బయటకు తీయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

పెదపూడిలో స్వచ్ఛతా బంపర్ లక్కీడ్రా

ప్రజాశక్తి-మొవ్వ : తడి,పొడి చెత్త సేకరణ నిమిత్తం ప్రజలను చైతన్యవంతం చేయడానికి పెదపూడి గ్రామ పంచాయతీ వారు స్వచ్ఛత లక్కీ డ్రాను లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. ప్రతిరోజు చెత్త కలెక్షన్ నిమిత్తం హరిత రాయబారులు వచ్చినప్పుడు తడి -పొడి చెత్త వేరువేరుగా ఇస్తే ఒక లక్కీ డ్రా ఇస్తారనీ, ఆ లక్కీ డ్రా లో వచ్చిన గిఫ్టు వెంటనే గ్రామస్తులకు అందిసారని పంచాయతీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో జరుగుతున్నందున గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని గ్రామ పంచాయతీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి తాతా రజిని, పంచాయతీ కార్యదర్శి వి.ప్రభు కుమార్ సచివాలయ సిబ్బంది, ప్రజలు అందరూ పాల్గొన్నారు.

పశువులను రోడ్లపైకి వదలొద్దు : కమిషనర్

ప్రజాశక్తి - గుడివాడ : పశువుల యాజమనులు పశువులను వదిలితే వాటిని బందుల దొడ్డిలోకి తీసుకు వెళ్ళి వాటిని అవసరమైతే గోశాలకు తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో పశువుల యాజమనులతో సమా వేశమై ట్రాఫిక్ ఎస్.ఐ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లతో కలసి కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ పశువుల యజమానులంతా మీ పశువులను రోడ్లపై విడిచిపెట్టకుండా మీ ఇళ్ల వద్దనే ఉంచుకోవాలన్నారు. రోడ్లపై విడిచిపెట్టడం వలన కలిగే నష్టాలను తెలిపారు. ఈ ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు కూడా పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

సాగునీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో నీరులేక కొన్ని ప్రాంతాల్లో వరినాట్లు వేయలేదని, ప్రభుత్వం రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలని కౌలు రైతు సంఘం కష్ణాజిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయ ణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం వేములవాడ గ్రామంలో రైతులతో కలిసి కాలువల పరిస్థితి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు స్పందించి సాగునీరు విడుదల చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. గ్రామ రైతులు శోంఠీ వీర ప్రకాశరావు, ఈడే అచ్చయ్య, మురారి శివయ్య, బొల్లా సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

కొండలమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. అమ్మవారికి పంచామత అభిషేకములను వేద మంత్రోచ్చరణ నడుమ చేపట్టారు. అనంతరం సహస్రనామ కుంకుమార్చన, నీరాజన మంత్ర పుష్పములు వేద పండితులు నిర్వహించారు.

అమ్మవారికి పూజా సామగ్రి బహూకరణ : అమ్మవారి పూజకు ఉపయోగించే నిమిత్తం ఇత్తడి సామాగ్రిని మచిలీపట్నం హౌసింగ్ బోర్డు వాస్తవ్యులు మాధవ దంపతులు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ఆ దంపతుల పేరిట వేద పండితులు పూజలను నిర్వహించి, అడ్డా ప్రసాదాలను అందించారు.

ఈ నెల 6న అమ్మవారి హుండీల లెక్కింపు : ఈ నెల 6వ తేదీన ఉదయం 9గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో శ్రీ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను తెరిచి లెక్కించనున్నట్లు అధికారులు తెలిపారు.

యువతిని మోసం చేసిన యువకుడు అరెస్టు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువతిని మోసం చేసిన కేసులో యువకుడిని అరెస్టు చేసినట్లు మచిలీపట్నం డీఎస్పీ సిహెచ్ రాజా తెలిపారు. మేకల శివపార్వతి అనే మహిళ, తన కుమార్తె (21 సంవత్సరాలు) జూలై 25వ తేదీ సాయంత్రం 7 గంటల నుండి ఇంటికి తిరిగి రాలేదని ఫిర్యాదు చేసి ఇందులో పల్లపాటి అభినవ్ ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి యువతి, యువకుడు అభినవ్‌ను జూలై 29 న ఒడిశా రాష్ట్రంలోని పూరీ పట్టణంలో కనుగొని, మచిలీపట్నానికి తీసుకువచ్చారు. పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాల కుటుంబ సభ్యుల సమక్షంలో జరిపిన విచారణలో, ఇద్దరూ పరస్పర ప్రేమలో ఉన్నట్టు తెలిపారు. అయితే, యువతి తల్లి తక్షణమే వారి వివాహం జరగాలని డిమాండ్ చేయగా, అతను మొఖం చాటేయడంతో యువతి ఇచ్చిన స్టేట్మెంట్‌ను పరిగణనలోకి తీసుకుని, నిందితుడిపై మోసం కేసు నమోదు చేయబడిందని తెలియజేశారు. ఈ కేసులో నిందితుడు అయిన పల్లపాటి అభినవ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం గౌరవ న్యాయస్థానంలో హాజరు పరచగా, కోర్టు అతనికి 14 రోజుల వరకు రిమాండ్ విధించారన్నారు.

అభినవ్

గంజాయి కలిగి వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-ఉయ్యూరు : గంజాయి కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఉయ్యూరు రూరల్ ఎస్సై కె. సురేశ్ బాబు తెలిపారు. మండలంలోని కాటూరులో ఇద్దరు వ్యక్తులు గంజాయి రవాణా చేస్తున్నట్టు అందిన సమాచారం మేర సిబ్బందితో కలిసి గురువారం రాత్రి అక్కడికి వెళ్లేసరికి అక్కడ ఉన్న ఇద్దరువ్యక్తులు తమ రాకను గమనించి అందులో ఓ వ్యక్తి పరారుకాగా రెండవ వ్యక్తిని పట్టుకుని విచారించగా విజయవాడ కలెక్టర్ ఆఫీసు లోపనిచేస్తున్న మద్దెల గోపిగా గుర్తించినట్టు తెలిపారు. కాటూరులో ఉంటున్న తన బావమరుదులపై కక్ష సాధించేందుకు వారి ఇంటివద్ద గంజాయి ఉంచి కేసులో ఇరికించాలన్న ఉద్దేశంతో తన తమ్ముడు మద్దెల సూరితో కలసి గంజాయి తీసుకువస్తుండగా దాడిచేయడంతో గోపి తన వద్ద ఉన్న కొంత గంజాయితో పరార య్యాడు. సూరి పట్టుబడగా అతని వద్దనుండి ఒక కేజీ గంజాయి స్వాధీనపరుచుకుని శుక్రవారం కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్సై తెలిపారు. పరారైన గోపీ ఆచూకిపై నిఘా ఉంచినట్టు తెలిపారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం వలందపాలెంలో నివాసం ఉంటున్న రోజు వారి పనులు చేసుకుంటున్న ఓ వ్యక్తి తన కుమార్తెకు (17 సంవత్సరాల మైనర్ బాలిక) బాల్య వివాహం చేయడానికి నిశ్చయించాడు. గురువారం రాత్రి స్వగహంలో పెద్దల సమక్షంలో వివాహం జరిపిస్తూ ఉండగా చిలకలపూడి పోలీసులు ,శిశు సంక్షేమ శాఖ అధికారులు బాల్య వివాహంను అడ్డుకున్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తూ వివాహం జరిపించినట్లయితే చట్టపరంగా శిక్షార్హులవుతారని తల్లిదండ్రులను హెచ్చరించారు. అయితే కుటుంబ సభ్యులు ఆబాలికకు అధికారులు వెళ్లిన అనంతరం వివాహం చేశారని స్థానికులు ఆరోపించారు.

ప్రతి శుక్రవారం 'మీట్ యువర్ డిఎస్‌పి'

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో శుక్రవారం మీట్ యువర్ డిఎస్పి కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇకపై ప్రతి శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో మీట్ యువర్ డిఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తామని డిఎస్పి టీ విద్యాశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుండి నేరుగా తనను కలసి తమ సమస్యలు చెప్పవచ్చునని బాధితుల ఫిర్యాదులను పరిశీలించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమనగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను వివరించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.



డిఎస్‌పి విద్యాశ్రీ

పెన్షన్లు పంపిణీ చేస్తున్న సత్యబాబు

అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : నగరంలో సామాజిక పెన్షన్ పొందేందుకు అర్హులైన లబ్ధిదారుల నుండి సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఆదేశాలు జారీ చేయలేదని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ధ్వజమెత్తారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయక పోవడం వృద్ధాప్యంలో వారు తీవ్ర మానసిక శోభకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 50 డివిజన్ నందు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి వృద్ధాప్య, వితంతు, వికలాంగు, ఒంటరి మహిళ వివిధ సామాజిక సంక్షేమ పెన్షన్లు మంజూరుకు చర్యలు చేపట్టాలని కోరారు. లేని పక్షంలో రాబోయే కాలంలో లబ్ధిదారులతో కలిసి సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్థామని హెచ్చరించారు.

తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సిడిపిఓ బి సరళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో 9, 10, 11, 14 వార్డుల్లోని గర్భిణీలకు, బాలింతలకు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా సిడిపిఓ సరళ మాట్లాడారు. **నందిగామ :** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నందిగామ మండలం అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో అంగనవాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కరుణకుమారి, వెంకట్ రావమ్మ, తారా బీ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** నిర్మా ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జూపూడి గ్రామంలో గర్భిణులకు, తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

మహిళ మెడలో బంగారం లాక్కెళ్లిన దుండగులు

సిసి కెమెరాకు చిక్కిన దుండగులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో మహిళల మెడలో బైక్‌పై వచ్చి బంగారం దుండగులు లాక్కెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం 1:40 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వచ్చి నందిగామ కె.వి.ఆర్ కాలేజీ వద్ద నడిచి వెళుతున్న మహిళ మెడలోని బంగారం గొలుసు బలవంతంగా లాక్కొని వెళ్లారు. అనంతరం కొద్ది సమయానికి నందిగామలోనే పాత బైపాస్ రోడ్‌లో నంది విగ్రహం సెంటర్లో ఇద్దరు యువకులు పల్సర్ బైక్ పై వచ్చి లింగాలపాడు వైపు స్కూటీపై వెళ్తున్న అత్తా కోడళ్లను వెంబడించి స్కూటీపై వెనక కూర్చున్న అత్త మెడలోని 32 గ్రాముల బంగారం గొలుసులు దుండగులు లాక్కెళ్ళారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'పురోగతి, పరిశ్రమ సంసిద్ధత'పై సెమినార్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ వన్ టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లోని బి.టెక్ విద్యార్థులకు పరిశ్రమ నిపుణులతో కెరీర్ పురోగతి మరియు పరిశ్రమ సంసిద్ధత అంశంపై సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా టెక్ మహీంద్రా సంస్థలో టాలెంట్ అక్విజిషన్ ప్రోగ్రామ్ మేనేజర్ వ్యవహరిస్తున్న శ్రీనివాస్ రెడ్డి, వీరంరెడ్డి హాజరై, తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. తుటోరాక్ సంస్థ సీఈఓ అండ్ ఫౌండర్ వినయ్ రత్నం ఆ సంస్థ ఆపరేషన్స్ మేనేజర్ నాగేంద్ర పాల్గొని, పరిశ్రమలో జరుగుతున్న తాజా మార్పులు, ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులు ఎలా సిద్ధపడాలి అన్న అంశాలపై విలువైన సూచనలు ఇచ్చారు.

ఇంద్రకీలాద్రిపై శ్రావణ శోభ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాస శోభ సంతరించుకుంది. శ్రావణమాసం రెండో శుక్రవారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన యాత్రికులతో దుర్గాదేవి ఆలయంతో పాటు ఉపాలయాలు రద్దీగా మారాయి. ఉచిత క్యూ లైన్లుతోపాటు రూ.100, 300, 500 టికెట్ల క్యూలైన్లలోను రద్దీ కొనసాగింది.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రచారం

భవానీపురం స్వాతి సెంటర్‌లో ఆందోళన చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఇంటింటికి బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని, ఈ నెల 5న జరుగుతున్న నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజా వేదిక ఆధ్వర్యంలో భవానీపురం స్వాతి సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రెట్టింపు కరెంటు ఛార్జీల పెంపుదలకు స్మార్ట్ మీటర్లు బిగింపు జరుగుతుందని అన్నారు. ఉదయం ఒక రేటు, రాత్రిపూట వాడుకున్న కరెంటుకి మరో రేటు వసూలు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్మార్ట్ మీటర్లు ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంతో ఆగస్టు 5న స్మార్ట్ మీటర్లు బిగించొద్దు కరెంట్ చార్జీలు తగ్గించాలని ఆందోళనకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇబ్రహీంపట్నం గాజుల పేట ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం గాజులపేట ప్రాంతంలో స్మార్ట్ మీటర్లు మా ఇంటికి బిగించొద్దు కరెంటు చార్జీలు తగ్గించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం మహేష్ మాట్లాడారు. **తిరువూరు :** కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారాలు మోపేందుకు షాపులకు, గృహాలకు బిగియనున్న స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలని సిపిఎం నాయకులు ప్రజలకు పిలుపునిస్తున్నారు. దానిలో భాగంగా పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం తిరువూరు పట్టణంలోని మధిర రోడ్డు దళితపేటలో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి అందజేసే వినతిపత్రాలపై ప్రజల చేత సంతకాల సేకరణ చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్వీ.భద్రం, బి.వెంకటేశ్వరరావు, ఎ.రవి, ఎం.ఇజ్రాయిల్, ఎం.ప్రకాశరావు, ఎం.రాము, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావుకు పితృవియోగం

విజయవాడ : యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు తండ్రి కె.నాగభూషణం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతిచెందినట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సుందరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన తెలంగాణ రాష్ట్రంలో సూర్య పేట జిల్లా హుజూర్ నగర్ కి తీసుకు వచ్చారని పేర్కొన్నారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాగభూషణంకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు కె.శ్రీనివాసరావు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా కార్పొరేషన్‌లో ఉపాధ్యాయుడిగానూ చేస్తున్నారు. నాగభూషణంకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎం.లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎ.ఆనంత్ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వి.కొండలరావు, రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు జె.రామకృష్ణ, సిటీ నాయకులు, పాలకొల్లు శ్రీనివాస రావు, సైదా సాహెబ్, తదితరులు నివాళులర్పించారు.

ఉదయభాను జన్మదినం సందర్భంగా అన్నదానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు బండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినం సందర్భంగా మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ జనసేన నాయకులు బండి నరేష్ జగ్గయ్యపేట పట్టణంలో ఏర్పాటు చేసిన అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమల భాను పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విమలభాను మాట్లాడుతూ సామినేని ఉదయభాను జన్మదిన సందర్భంగా బండి నరేష్ ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,

గ్రాప్లింగ్ కుస్తీ పోటీలో నందిగామ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ : చత్తీస్గఢ్‌లో జరిగిన గ్రాప్లింగ్ కుస్తీ పోటీలలో నందిగామ పట్టణ నివాసి ఓర్సు ఏడుకొండలరావు కుమారుడు ఓర్సు వెంకటేశ్వరరాజు అద్భుత ప్రతిభను కనబరిచారు. జులై 26 నుంచి 29 వరకు చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగిన ఐదో జాతీయ స్థాయి గ్రాప్లింగ్ కుస్తీ పోటీల్లో 66 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభను కనబరిచి రజిత పథకం సాధించాడు. రాష్ట్ర గ్రాప్లింగ్ అధ్యక్షులు ఎం.సురేందర్ రెడ్డి మరియు కోచ్ వి.హరి కుమార్ అభినందనలు తెలిపారు.

హెచ్‌సిజి కేన్సర్ హాస్పిటల్‌లో చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : హెచ్‌సిజి కేన్సర్ హాస్పిటల్ విజయవాడలో మొదటి సారి ఒక వినూత్న చికిత్స విజయవంతంగా అందించిందని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె.పి.రంగనాథ్ అన్నారు. నగరంలోని హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు.. 54 ఏళ్ల వయస్సు గల సుజాత (పేరు మార్చబడింది) ఇటీవల 2-3 నెలల క్రితం ప్రారంభ దశ బ్రెస్ట్ క్యాన్సర్‌కు గురయ్యారని, కటింగ్ ఎడ్జ్ రేడియేషన్ థెరపీతో కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే ఆమెకు చికిత్స అందించినట్లు తెలిపారు. ఈ ఆధునిక చికిత్స విధానం పార్శియల్ బ్రెస్ట్ ఇరిడేషన్ (పీబీఐ)ని రెస్పిరేటరీ గాటింగ్‌తో సాధారణంగా అవసరమయ్యే 25 నుంచి 30 సెషన్లను ఐదు సెషన్లకు తగ్గించారన్నారు. ఇది అత్యంత క్లినికల్ కచ్చితత్వంతో సురక్షితంగా నిర్వహించబడిందని, ఇది ఆ రోగికి భౌతిక, భావోద్వేగ, ఆర్థిక భారం తగ్గించడంలో సహాయపడిందన్నారు. ఈ చికిత్సను హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రేడియేషన్ అంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కేపీ రంగనాథ్ నేతత్వంలో నిర్వహించారని తెలిపారు. సర్జికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ గోపిచంద్, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రియదర్శిని బృందంగా కలిసి ప్రతి దశలో కచ్చితమైన సంరక్షణ అందించారని తెలిపారు. హెచ్‌సీజీ క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్ విజయవాడ సీఎఫ్ఓ కిషోర్ తర్లీ మాట్లాడుతూ "మేము ఆధునిక , ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్సను విజయవాడ వంటి నగరాల్లో అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం అన్నారు.

మున్సిపల్ కార్మికురాలిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - నందిగామ : మైలవరంలో పంచాయితీలో పని చేస్తున్న కార్మికులపై దాడి జరిగి మూడు రోజులవుతున్నా ఇంతవరకు కటారి ఉమామహేశ్వరావును అరెస్టు చేయకపోవడం దారుణమని, తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని నందిగామ మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మైలవరం పంచాయతీలో పనిచేస్తున్న భవాని అనే కార్మికురాలిపై దాడికి తెగబడ్డ టిడిపి నేత కటారి ఉమా మహేశ్వరరావుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. **విస్సన్నపేట :** మైలవరంలో పంచాయతీ కార్మికురాలు బిజిలి భవానీపై దాడిని ఖండిస్తూ కటారు ఉమామహేశ్వరావును అరెస్టు చేయాలని విస్సన్నపేట సిఐటియు, పంచాయతీ కార్మికులు ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడారు.

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : చెడు వ్యసనాలకు బానిసైన ఓ యువకుడు కాచవరంలో ఆత్మహత్య యత్నానికి పాల్పడిన మరణించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... విశ్వనాథపల్లి సాయి తేజ (19) కాచవరంలో చిన్నతనం నుండి వాళ్ళ అమ్మమ్మ ఇంటి దగ్గర ఉంటూ కూలి పనులకు వెళ్లేవాడు. చెడు వ్యసనాలకు బానిసయ్యి సరిగా పనికి వెళ్లడం లేదు. శుక్రవారం ఉదయం సాయితేజ అమ్మమ్మ పెన్షన్ కోసం వెళ్లి వచ్చేటప్పటికీ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మ్యూజిక్ సిస్టం వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను విజయవాడలోని గుణదల రోడ్డులో గల విజయ మేరీ అంధుల స్కూల్ ను శుక్రవారం సందర్శించారు. శనివారం ఉదయభాను జన్మదినం పురస్కరించుకొని పిల్లల సమక్షంలో కేకును కట్ చేసి పండ్లు, స్వీట్స్ ను పంపిణీ చేశారు. పిల్లల కోరిక మేరకు విమల భాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యూజిక్ సిస్టం ఫౌండేషన్ చైర్మన్ విమల భాను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ హాస్పిటల్ సీ ఈ ఓ డాక్టర్ శ్రీ తేజ, నందిగామ జనసేన పార్టీ ఇంచార్జ్ తంబపల్లి రమాదేవి, జ్యోతిక పాల్గొన్నారు.

కౌలురైతులకు రుణాలివ్వాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఖరీఫ్ సీజన్లో కౌలురైతులకు కూడా పంట రుణా లివ్వాలని తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి బ్యాంకర్లకు సూచించారు. తిరువూరులోని తన కార్యాలయంలో శుక్రవారం ఆమె బ్యాంకు మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, వ్యవసాయాధికారులతో కౌలురైతుల రుణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీచేస్తున్నందున నిబంధనల మేరకు అర్హులందరికీ పంట రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. తిరువూరు డివిజన్ లోని 74 గ్రామాల్లో గతేడాది 9912 మందికి. ఈ ఏడాది మరో వెయ్యి మందికి కొత్త కార్డులు జారీచేశారన్నారు. వ్యవసాయ శాఖాధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని కౌలురైతులందరికీ రుణాలందే విధంగా కృషిచేయాలని ఆర్డీవో సూచించారు.

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

లంక గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న డిఎస్‌పి ధీరజ్‌వినీల్

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలంతా వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుడివాడ డి. ఎస్. పి ధీరజ్ వినీల్ అన్నారు.తోట్లవల్లూరు మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో డి. ఎస్. పి ధీరజ్ వినీల్ పమిడిముక్కల సిఐ వై. చిట్టి బాబు, తోట్లవల్లూరు ఎస్సై సిహెచ్ అవినాష్ తో కలిసి శుక్రవారం పర్యటించారు. తొలుత తోట్లవల్లూరు నది పాయ వద్ద ఉదతంగా ప్రవహిస్తున్న నది పాయను పరిశీలించారు. తాసిల్దార్ కుసుమకుమారి, పోలీస్ సిబ్బందిని గతంలో వరద ప్రభావం, తీసుకున్న జాగ్రత్త చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కష్ణ నదికి ఎగువ నుంచి వరద అధికంగా వస్తున్న కారణంగా పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచనలు అందించారు. నాటు పడవలపై ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని అవసరం మేరకు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. లంక ప్రాంతాల్లోని ప్రజలను తరలించ డానికి అవసరమైన లాంచీలను ఏర్పాటు చేసు కోవాలని తెలిపారు. పరిమితికి మించి పడవలలో ఎక్కువ మందిని ఎక్కించుకోకూడదు అనితెలిపారు.

ఎడ్లలంకకు నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా నదికి వరద ఉధతి పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ప్రవాహ వేగానికి అవనిగడ్డ మండలం ఎడ్లలంక గ్రామానికి వెళ్లే రేవు బాట కోతకు గురై రాకపోకల నిలిచిపోయాయి. దీనితో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచనల మేరకు రెవెన్యూ అధికారులు ఎడ్ల లంక వాసుల రాకపోకల కోసం పడవ ఏర్పాటు చేశారు. అవనిగడ్డ తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, ఎస్సై కే శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎడ్లంక వాసులకు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కాగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాత ఎడ్ల లంక వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, కొల్లూరి వాసు, కొల్లూరి ఇమ్మానియేల్, అన్నపరెడ్డి వెంకటస్వామి, భోగి రెడ్డి బుజ్జిబాబు, దామెర్ల సతీష్ షేక్ బాబావాలి పాల్గొన్నారు

అవనిగడ్డలోని పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద ప్రవహిస్తున్న వరదనీరు

వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కెవిఆర్ కిషోర్

ప్రజాశక్తి-గన్నవరం : ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్) వైస్ చైర్మన్‌గా కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన(బి. పి. డి) కే వి ఆర్ కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ పదవిలో కిషోర్ రెండేళ్ల పాటు కొనసాగుతారని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలోని ఉత్తమ క్రీడాకారులకు ఆర్ధికంగా సహకారం అందించి ప్రోత్సహిస్తున్న కిషోర్‌ను రాష్ట్ర కార్యవర్గంలోకి పోవడం వల్ల సంఘానికి మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్య పట్ల స్పందిస్తూ సంఘ బలోపేతానికి కషి చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే గన్నవరం ప్రాంతంలోనూ, జిల్లాలోనూ క్రీడల అభివద్ధికి కషి చేయడం ద్వారా ఎంతో గుర్తింపు పొందారున్నారు. ఆయన నియామకం పట్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి సి హెచ్. సుధాకర్, కోశాధికారి కన్నం నాయుడు, కే. వి.ఆర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే వి రమణ, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి ధని యాల నాగరాజు, గన్నవరం సబ్ జోన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారులు, రామ చంద్రుడు, యస్. వెంకటేశ్వరావు, జి. రాంబాబు యస్. సుబ్బారావు అభినందనలు తెలిపారు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ప్రచారం

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-చల్లపల్లి : స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలు వ్యతిరేకించాలని రైతు సంఘం నాయకులు యద్దనపూడి మధు పిలుపునిచ్చారు. శుక్ర వారం స్థానిక బస్టాండ్ సమీపంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేసి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగింపు వల్ల విద్యుత్ బిల్లులు భారమయ్యాయన్నారు.సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా, సిఐటియు మండల నాయకులు కొమ్ముకూరి రాజేశ్వరరావు, రావుల దావీదు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోరుకుంటు న్నాయని ప్రజావేదిక నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తేలప్రోలు గ్రామంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్రజావేదిక ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి ప్రజలంతా సమాయత్తం కావాలని కరప త్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదానీ కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నదని అన్నారు. సెల్ ఫోన్ తరహాలో ఇక ముందుగానే డబ్బు చెల్లించి కరెంటు కూడా రీఛార్జి చేయించుకోవాలని, ఈ పద్ధతి వలన బడా కంపెనీలు దేశంలో 23 లక్షల కోట్లు అడ్వాన్స్ రూపంలో జనం నుండి గుంజుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు మాగంటి సాంబశివరావు,బీమవరపు సుబ్బారెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ** : ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు బిగింపు నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం మొవ్వ మండలం వేములమడ గ్రామంలో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రికి సమర్పించే వినతి పత్రంపై సంతకాల సేకరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, కౌలు రైతు సంఘం మండల నాయకులు బొల్లా సుబ్రహ్మణ్యేశ్వర రావు, సిఐటియు నాయకులు కొడాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)** : స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ శుక్రవారం బాపులపాడులో ప్రజా వేదిక నాయకులు ప్రచారం నిర్వహించారు. షాపుల యజమానుల వద్దకు వెళ్లి సంతకాలు సేకరించారు. వేదిక జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదానీ బిజినెస్ కోసం స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని తెలిపారు. కోట్లాది రూపాయలు ప్రజా ధనాన్ని కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లి ఆంజనేయులు, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

బాపులపాడు మండలంలో...

మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ శర్మిష్ట

సుకన్య సమృద్ధి యోజనను సద్వినియోగం చేసుకోండి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : సుకన్య సమృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ ఓ శర్మిష్ట సూచించారు. శుక్రవారం మచిలీపట్నం లోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన ఆమె 'భవిష్యత్తు - మన బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రవేశపెట్టిన సుకన్య సమద్ధి పథకం ఆడ పిల్లల చదువుల కోసం, వాళ్ల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగం పడుతుందన్నారు. తప్పని సరిగా ఈ స్కీం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. మచిలీపట్నం పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ బి శ్రీనివాసరావు, మార్కెటింగ్ మేనేజర్ ఎం సి హెచ్ ఈశ్వరరావు, సెయింట్ ఫ్రాన్సిస్ ప్రిన్సిపాల్ శిబి ఆంటోనీ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండ లం అరిసెపల్లి గ్రామంలో శుక్రవారం వివిధ అభివద్ధి పనులు కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట గురునాద్ దుర్గప్రసాద్ (కుంచె నాని) మాట్లాడుతూ మంతి కొల్లు రవీంద్ర ఆదేశాలతో గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం, రూ.10 లక్షలతో వాటర్ ప్లాంట్ మరమ్మతు పనులు ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివద్ధికి కట్టుబడి ఉందన్నారు. గోపిచంద్ , మండల పీడీపీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వర రావు ,వైస్ ఛైర్మన్ చిలంకుర్తి పిచ్చయ్య పాల్గొన్నారు.

చల్లపల్లి బస్‌స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రయాణికులకు అసౌకర్యం కలగనివ్వమని అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన చల్లపల్లి బస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 15 వ తారీకు నుండి ప్రయాణికుల సంఖ్య పెరగనున్న నేపథ్యంలో బస్‌స్టాండ్ లలో వారికి అందించాల్సిన సౌకర్యాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డిపో పరిధిలోని అన్ని బస్ స్టేషన్లను పరిశీలించి బస్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు, ఫ్యాన్లను, టాయిలెట్స్ వాటి పనితీరు మెరుగుప రిచేందుకు సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలక్ష్మి, సూపర్‌ండెండెంట్ పి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రస్తుతం మనం కలుషిత వాతావరణంలో జీవిస్తున్నామని, దానిని గమనించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హెల్త్ సూపర్వైజర్ అంకూరి నాగమల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని ఆత్కూరు పీహెచ్‌సి పరిధిలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా ఆత్కూరు గ్రామంలో డ్రైనేజీలను నాగమల్లేశ్వరరావు పరిశీలించి మాట్లాడారు. మంచినీటి సరఫరాను ప్రతినిత్యం పరిశీలించాలన్నారు, ట్యాంకులను కడిగించి క్లోరినేషన్ చేసి నమోదు చేసే రిజిస్టర్ ను విధిగా నిర్వర్తించాలన్నారు. గ్రామస్తులంతా పంచాయతీ సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా అందించి నివాస ప్రాంతాలలో ఏ విధమైన వ్యర్ధాలను వేయకుండా సహకరించాలని కోరారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటరాజు రాయుడు, ఎంపీహెచ్‌ఈఓ జి రత్నబాబు, ఏఎన్ఎం కే కష్ణవేణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచినీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డ గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా బోరు వేయడంతో పాటు విద్యుత్ మోటారు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోరును ఆర్డబ్ల్యూఎస్ డిఈఈ తో కలసి పరిశీలించారు. ముందుచూపుతో ప్రజల కు మంచిరెడ్డి సమస్య లేకుండా చేసేందుకే ఈ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. పంచాయతీ ఈవో బి అనిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భోగాది జగత్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభు ప్రభాకర్ భార్గవ్ పాల్గొన్నారు

రమణ సేవలు ఆదర్శణీయం : డిఎస్‌పి

ప్రజాశక్తి-గన్నవరం : వెలకట్టలేని సేవలు అందిస్తున్న సీనియర్ న్యాయవాది కె. వి. రమణ ఎంతో మందికి ఆదర్శమని డిఎస్‌పి రత్న రాజు అన్నారు. శుక్రవారం కె.వి.ఆర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కె.వి.ఆర్ కిషోర్, రమణ యూత్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది కేవీ రమణ జన్మదిన వేడుకలు ఘనంగా విద్యానగర్ లో నిర్వహించారు. క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, రాజకీయ ప్రముఖులు, అభిమానుల మధ్య రమణ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం ఆయన తల్లి పేరుతో బాగా చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రత్నరాజు మాట్లాడుతూ.. జీవితంలో ఎంత సంపాదించామని, ఎంత ఎత్తులో ఉన్నామనేది ముఖ్యం కాదని.. ఎంతమందికి సహాయం చేసి వారి జీవితాలు నిలబెట్టామనేది ముఖ్యమని, ప్రతిఒక్కరూ ఇది గమనించాలన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు కేటాయిస్తున్న రమణ లాంటి వ్యక్తులు ఈ సమాజానికి ఎంతో అవసరం అన్నారు. సీనియర్ న్యాయవాది కేవీ రమణ మాట్లాడుతూ అభిమానుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు, టిడిపి మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ కె వి ఆర్ కిషోర్,కేసరపల్లి ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు, యూత్ నాయకులు బుజ్జి, న్యాయవాదులు పాల్గొన్నారు.


కట్ చేస్తున్న రమణ, పక్కన కిషోర్

స్పోర్ట్స్‌డే సమర్ధవంతంగా నిర్వహించాలి : శాప్ చైర్మన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈనెల 29న నిర్వహించనున్న 'నేషనల్ స్పోర్ట్స్ డే'కు సంబంధించి శాప్ అధికార యంత్రాంగమంతా సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. నగరంలోని శాప్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఉన్నతాధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. స్పోర్ట్స్ డేలో భాగంగా క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ఏడాది కూటమి పాలనలో సాధించిన క్రీడా విజయాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు ఏ.రమణారావు, సంతోష్, ఏఓ ఆర్.వెంకటరమణ నాయక్, టీఎస్ఓ ఎస్.వి.రమణ, ఏడీలు మల్లీశ్వరి, వేణు, ఈఈ సిద్దయ్య, ఎస్ఓలు కోటేశ్వరరావు, సురేంద్ర, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కేటర్ జెస్సీరాజ్‌కు శాప్ చైర్మన్ అభినందన

మంగళగిరికి చెందిన రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్‌ను శాప్ చైర్మన్ రవినాయుడు అభినందించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్‌ను క్రీడాకారిణి జెస్సీరాజ్ తన తల్లిదండ్రులతో కలిసి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ కొరియాలో గత నెల 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్-2025లో రోలర్ స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు వివరించారు.

మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ నగరపాలక సంస్థలో ఆప్కాస్ కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికులుగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న వారికి ప్రభుత్వ సంక్షేమ పెన్షన్లు నిలుపుదల చేయడం వల్ల సంక్షేమ పథకాలు పొందలేక వారు తీవ్ర మానసిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే సంక్షేమ పథకాలు అమలు జరిపేందుకు తమ చర్యలు చేపట్టాలని బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ సర్కిల్ వన్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సత్యబాబు మాట్లాడుతూ కేవలంనెలవారి వేతనం రూ.20 వేలతో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడంతో వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా శానిటేషన్ కార్మికులను నియమించుటకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

సెప్టెంబర్ 15న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆందోళన

ప్రజాశక్తి - నందిగామ :

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ని పని చేయించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న జరిగే కమిషనర్ ఆఫీస్ దగ్గర జరిగే ఆందోళన జయప్రదం చేయాలని జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పిల్లి నరసింహారావు, పి.అప్పారావులు, కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నందిగామ సిఐటియు ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును గత ప్రభుత్వం సర్కులర్ 1214 విడుదల చేసి నిలిపివేసిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును పనిచేయడానికి పునుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్స్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిల్లి నరసింహారావు

సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా ద్వితీయ మహాసభలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలు సందర్భంగా సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో గల కోదాడ రోడ్డు లో ఆర్.టి.సి డిపో వద్ద నుండి యన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా కమలథియేటర్, బస్టాండ్ మీదుగా బలుసుపాడు సెంటర్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభ వేదిక వరకు సిపిఐ భారీ ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పెట్టుబడిదారులకు కార్పోరేట్లకు దేశాన్ని దోచి పెడుతున్నారని అటువంటి దాన్ని ప్రతి ఒక్కరు అడ్డుకొని ఉద్యమించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, సిపిఐ జాతీయ నాయకులు అక్కినేని వనజ, మాజీ యం.యల్.సి జెన్ని విల్సన్, ఎఐవైయఫ్ జాతీయ కార్యదర్శి పరుచూరి రాజేంద్ర, జగ్గయ్యపేట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, సానుభూతి పరులు, అభిమానులు పాల్గొన్నారు.

ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ప్రారంభం

దక్షిణాది రాష్ట్రాల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ 44వ వార్షిక సదస్సు నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరిరావు, ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య చికిత్సా విధానాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నవీన ఔషధాల గురించి అవగాహన పెంపొందించుకునేందుకు ఈ సదస్సు చక్కటి వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు లభించేలా కృషి చేయాలని, మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు వైద్య చికిత్సలను చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి, సదస్సుకు ఆర్గనైజింగ్ చైర్మన్ గా వ్యవహరించిన ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న మాట్లాడుతూ నెఫ్రాలజీ వైద్య విభాగానికి సంబంధించి ఆధునిక చికిత్సా విధానాలు, చికిత్సల్లో ఎదురయ్యే సవాళ్లు, నూతన ఆవిష్కరణల గురించి సదస్సులో చర్చిస్తామని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి 600 మందికి పైగా ప్రతినిధులుపాల్గొన్న ఈ సదస్సులో వివిధ అంశాలపై నిపుణులు ప్రసంగిస్తారు. కార్యక్రమంలో ఐఎస్ఎన్ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డాక్టర్ జి. శివరామకృష్ణ పాల్గొన్నారు.

కేతవీరునిపాడు- గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకం ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో కేత వీరునిపాడు-గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. నందిగామ నియోజకవర్గంలోని కేతవీరునిపాడు గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, డీసీ చైర్మన్లు, స్కీం ప్రెసిడెంట్లు, స్థానిక అధికారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా స్థానిక రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి, వ్యవసాయ ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. కేత వీరుని పాడు కింద 3543 ఎకరాలు మరియు గుత్తవారిపాలెం క్రింద 1682 ఎకరాల ఆయకట్టు సాగు జరుగుతుందని తెలిపారు.

ప్రతి విద్యార్థికి మొదటి లీడర్ తల్లిదండ్రులే

ప్రజాశక్తి - నందిగామ : గురువులు, నాయకులు అని తల్లిదండ్రులు చెప్పే మాటలను శ్రద్ధగా విని, వాటిని పాటించే విద్యార్థులకు అభివృద్ధి, మంచి ప్రవర్తనకు ఎంతో సహాయపడుతుందని ఏకత్వ పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ అన్నారు. వీర్లపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో శుక్రవారం ఉదయం విద్యార్థి నాయకుల ఎన్నికలను (ఇన్వెస్టిచర్ సెర్మని) ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ అమరనేని మనోజ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కొత్తగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులను అధికారికంగా నియమిస్తూ వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేని సింధూర, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

విద్యార్థుల తల్లులను సన్మానిస్తున్న దృశ్యం

సహకారానికి ముందుకొచ్చిన తల్లులకు సత్కారం

విజయవాడ : విజయవాడ ఎకెటిపి మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమం మా పిల్లల పాఠశాల కార్యక్రమంలో భాగంగా 6బి సెక్షన్ విద్యార్థిని కె.అనూహ్య తల్లి బైలర్ కె.దుర్గ పాఠశాలలో చదువుతున్న 10 మంది విద్యార్థినులకు ఉచితంగా యూనిఫాం కుట్టి ఇస్తానని ముందుకు వచ్చారు. దీంతో ప్రధానోపాధ్యాయులు ఉమర్ వలి టైలర్ పద్మకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల సెక్రటరీ డాక్టర్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 9వ తరగతి చదువు తున్న గణేష్ అనే విద్యార్థి తల్లి లక్ష్మి అకౌంట్‌కి పడవలసిన తల్లికి వందనం డబ్బులు సాల్వన్ అనే విద్యార్థి తల్లి సామ్రాజ్యం ఎకౌంట్‌లోకే వెళ్లడంతో వాటిని తిరిగి పాఠశాలకు తీసుకొచ్చి సదరు తల్లికి ఇవ్వాలని కోరగా ఆ మేరకు చేయడంతో లక్ష్మిని అభినందించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయునులు లక్ష్మీ, దుర్గను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దంపతులు శరీర దానానికి అంగీకారం

ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం టౌన్‌కు చెందిన బండి అచ్చయ్య-సావిత్రి దంపతుల మరణానంతరం శరీర దానం చేసేందుకు అడ్వకేట్ (గంపలగూడెం) గోగిరెడ్డి కృష్ణారెడ్డి సూచనతో అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. మంగళగిరి ఎయిమ్స్ మెడికల్ కళాశాల నియమ నిబంధనల పత్రాలపై ఇరువురు సంతకాలు చేయగా, లైన్స్‌క్లబ్ సభ్యులు అచ్చయ్య దంపతులను అభినందించి సత్కరించారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి కుమ్మరి బజారులో మట్టి వినాయకుడి ప్రతిమల తయారీదారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన నాయకులు అక్కల రామ్మోహన్‌రావు (గాంధీ) దీనికి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి బొమ్మలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించు కోగలుగుతామని అన్నారు.

పి4లో మేము సైతమంటూ ముందుకొచ్చిన రోజ్ సొసైటీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మా మనసు బంగారమేనని.. రాష్ట్ర ప్రభుత్వ పేదరిక నిర్మూలన మహాయజ్ఞమైన పీ4లో మేము భాగస్వాములమవుతామని.. తమ బాధ్యతగా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, ఆ కుటుంబాలకు అండగా ఉంటామంటూ రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ముందుకొచ్చారు. శుక్రవారం ఈ సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ పీ4 విధానం విశిష్టతను వివరించారు. స్వర్ణాంధ్ర సాకార దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని, 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు.

మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రుల విస్తరణకు ప్రణాళిక

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వేగంగా అభివృద్ధి చెందుతున్న కంటి చికిత్స కేంద్రాల్లో ఒకటైన మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ కొత్త కంటి ఆస్పత్రులు, విజన్ సెంటర్లను ప్రారంభించిందని సంస్థ డైరెక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రెండేళ్లలో కంటి ఆస్పత్రులు,విజన్ సెంటర్ల విస్తరణ కోసం రూ.100 కోట్లు కేటాయించింది అని తెలిపారు. ఈ విస్తరణతో మాక్సివిజన్ కంటి చికిత్స సేవలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. తొలిసారిగా ఎస్ఐఎల్‌కె ఎలిటా అనే నొప్పిలేని, ఫ్లాప్‌లెస్ లేజర్ విజన్ కరెక్షన్ విధానాన్ని మాక్సివిజన్ ఆవిష్కరించిందన్నారు.

విరాళం

ప్రజాశక్తి వత్సవాయి : తిరుపతమ్మ ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం మల్లంపేట గ్రామానికి చెందిన దాములూరి రమేష్ మాధవి లత దంపతులు రూ.51వేలు విరాళంగా అందజేశారు. **జగ్గయ్యపేట :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిత్యాన్నదానానికి హుజూర్ నగర్‌కు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులు నక్క రవికుమార్ రూ.25,016లు విరాళంగా అందజేశారు.

ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని గెలవడం ప్రాథమిక పాఠశాలకు ఐడిబిఐ బ్యాంకు వారు శుక్రవారం 3 ల్యాప్‌టాప్‌లు, ఒక ప్రింటర్‌ను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.వి. సుధారాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ సతీష్ కృష్ణ ఐడిబిఐ జనరల్ మేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వి.చందన్, ఐడిబిఐ చంద్రాల బ్రాంచ్ మేనేజర్ పి బంగారు బాబు,ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

పారామౌంట్ సందర్శన

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండల పరిధిలోని కొనకంచి క్రాస్ రోడ్‌లో గల పారామౌంట్ ఇండస్ట్రీస్‌ను తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రాఘురామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల పారామౌంట్ కంపెనీలో చోటుచేసుకున్న కొన్ని దురదృష్టకర సంఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, ఇటువంటి అనుచిత ప్రవర్తనను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : తల్లిపాల సంస్కృతి ప్రోత్సా హనికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సిడిపిఒ జి. మంగమ్మ తెలిపారు. శుక్రవారం గన్నవరం కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. మంగమ్మ మాట్లా డుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టించాలని, వాటి ద్వారా బిడ్డకు ఎంతో శక్తి లభిస్తుందని తెలిపారు. సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వ్యాధి నిరోధక శక్తి పెంపొందించేందుకు తల్లిపాలు తప్పనిసరి అని ఐసిడిఎస్ సూపర్వై జర్ డి మేరీ అన్నారు. గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండలంలోని డోకిపర్రు సెక్టార్ పరిధిలో అంగన్వాడి కేంద్రం వద్ద ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. మూడు అంగన్వాడి కేంద్రాల పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాశక్తి- నందివాడ : గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటో తేదీ నుంచి ఏడోతేదీ వరకూ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని నందివాడ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. నాగశిరీష అన్నారు. పెదలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో సూపర్వైజర్ శిరీష మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలంటే తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కాల్షియం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, బాదం, జీడిపప్పు వంటివి తినాలన్నారు. గ్రామ సర్పంచ్ జి. రజిని, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉయ్యూరు : తల్లిపాల వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని కంకిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ బేబీ సుకన్య కోరారు. ఉయ్యూరు మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గండిగుంట లో జరిగిన వారోత్సవాల్లో సిడిపిఓ బేబీ సుకన్య పాల్గొని లబ్ధిదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ రాఘవమ్మతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : ప్రతి తల్లి బిడ్డకు 6నెలలు వచ్చే వరకు పాలను అందిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సిడిపివో విజయఫ్లోరెన్స్ అన్నారు. శుక్రవారం స్థానిక 25వ వార్డులోని పెద్దఎరుకపాడు మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్లోని అంగన్వాడీ కేంద్రలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ జయంతి, హెచ్ఎం ఆళ్వారమ్మ, అంగన్వాడీ టీచర్లు ఎం.ఎం లలితమణి, ప్రమీలారాణి, ఎం.అరుణ కుమారి. ఎం.నవ్య, పి.చల్లమ్మ పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పెద్ద ఆవుటపల్లి సెక్టార్ పరిధిలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ బి పద్మాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మాదేవి మాట్లాడుతూ మన నివశించే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే తల్లి బిడ్డ పరిశుభ్రత పాటించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం లోని గంగూరు, వణుకూరు గోసాల గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం గోసాల సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్ సులోచన రాణి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అనంతరం ర్యాలీ నిర్వహించి బాలింతలకు గర్భవతులకు అవగాహన నిర్వహించారు. ఆశ, అంగన్వాడి కార్యకర్తలు కరుణ కుమారి, కరుణమ్మ ప్రమీలారాణి పాల్గొన్నారు .

పంచాయతీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం పంచాయతీ పారిశుధ్య కార్మికులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని కోరుతూ శుక్రవారం తమ విధులను బహిష్కరించి పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ గిరిజన పారిశుధ్య కార్మికురాలిపై దాడి జరిగి మూడు రోజులైనా పోలీసులు కేసు కట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడి మేరకే పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పారిశుధ్య కార్మికురాలు భవానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధిలో దాతల సహకారం అవసరం

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలోనూ దాతల సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ముస్తాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్లో 85 - 86 సంవత్సరపు టెన్త్ విద్యార్థులు నూతనంగా నిర్మించిన కళావేదికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే.. ప్రభుత్వమే అన్ని పనులు చేయడానికి సాధ్యం కాదని, పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలన్నారు. ఒకరం గతేడాది టెన్త్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళీకృష్ణ, పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు కందిమళ్ల శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్దలు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది చిరుమామిళ్ల శ్రీనివాసరావుపై అసభ్యకర, అమానుష సోషల్ మీడియా అపహాస్య చర్యలను నిరసిస్తూ శుక్రవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు మాట్లాడుతూ నందిగామ న్యాయవాది చిరుమామిళ్ల శ్రీనివాసరావుపై సోషల్ మీడియాలో కించపరిచే అసభ్యకరమైన పోస్టులను పెట్టడం దారుణమని అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బద్దుల వెంకటరామయ్య, గోనెల వెంకటేశ్వర్లు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, దాసరి నాగేశ్వరావు, జి లక్ష్మీనారాయణ, శ్రీనివాస గౌడ్, దేశింగ్ రాజు, కె రత్నబాబు, ఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి హనుమ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం బిఎస్సి చదువుతున్న సమీర సమాచార హక్కు 2005 అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఈ రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల నుసరించి మొదటగా కళాశాల స్థాయిలో, తరువాత జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమీరా జిల్లా స్థాయిలో గెలుపొంది జోన్‌స్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు.

ట్రై సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి - మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం మెంబర్ బండి నరేష్ కుమారుడు రఘురాం పుట్టినరోజు సందర్భంగా వితరణగా ఇచ్చిన ట్రైసైకిళ్లను శుక్రవారం వెల్వడం గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగులకు మైలవరంలోని ఎస్ఎన్ హోస్టల్ లయన్స్ పూర్వపు గవర్నర్ లయన్ ఎస్ వి.ఎన్.నివృతరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా బండి నరేష్ వికలాంగులకు ట్రై సైకిల్ అందజేయడం మంచి కార్యక్రమం అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు, వికలాంగ విద్యార్థులకు అన్నదానం, రక్తదానం, ఉచిత కంటి పరీక్షలు, డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా లైన్స్ క్లబ్ ద్వారా సేవలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ జాస్తి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు చనుమోలు నాగభూషణం, సెక్రటరీ శీలం రామిరెడ్డి, ట్రెజరర్ చలవాది హరీష్ కుమార్ గుప్తా, సీనియర్ లైన్ మెంబర్లు డాక్టర్ సిహెచ్.బాలగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు దాణా పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలో గల పశు వైద్యశాలల్లో ఎస్సీ పాడి రైతులకు 50 శాతం సబ్సిడీ మీద సమీకృత దానాలు శుక్రవారం ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు దాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశు వైద్యాధికారి డాక్టర్ బి.స్వాతి అయ్యప్ప మాట్లాడుతూ ఎస్సీ పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిం దిగా సూచించారు. ఈ వర్షాకాలంలో పశువులకు గురక వ్యాధి రాకుండా ఉండటానికి టీకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్‌రావు గాంధీ, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అఫ్జర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రకాష్, జనసేన అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామంలో వందశాతం సిసి రోడ్లు వేయించిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనని సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావిరత్నగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు అన్నారు. శుక్రవారం కె.కొత్తపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏఎంసీ డైరెక్టర్ పుప్పాల ఏసు, బళ్ళా సీత రాంప్రసాద్, బూత్ కన్వీనర్లు చందన అనిల్, ప్రవీణ్, దుట్టా శేషు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవతో రైతులకు లబ్ధి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నియోజకవర్గంలో 29,718 మంది రైతులకు రు 20 కోట్ల 80 లక్షల 26వేల లబ్ధి చేకూరనుందని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన అవనిగడ్డలోని తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అవనిగడ్డ మండలంలో 2636 మంది రైతులకు రు ఒక కోటి 84 లక్షల 52, వేలు, మోపిదేవి మండలంలో 4975 మంది రైతులకు రూ3,92, లక్షలు, ఘంటసాల మండలానికి 5510 మంది రైతులకు రు మూడు కోట్ల 85 లక్షల 70 వేలు, చల్లపల్లి మండలంలో 4 824 మంది రైతులకు రూ మూడు కోట్ల 37 లక్షల 68, వేలు, కోడూరు మండలానికి 6173 మంది రైతులకు రూ నాలుగు కోట్ల 32 లక్షల 11 వేలు లబ్ధి కలగనిందని బుద్ధ ప్రసాద్ వివరించారు.

యూరియా కొరతతో రైతుల ఆందోళన

- 150 టన్నులకు 60 టన్నులే పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలంలోని కట్టవాని చెరువులో రైతులకు నిర్వహించిన ఎరువుల పంపిణీలో ఆందోళన నెలకొంది. శుక్రవారం 20 టన్నుల (445 బ్యాగ్‌లు) యూరియా దిగుమతైంది. అందులో విన్న కోటలో 245 బ్యాగ్‌లను దిగుమతి చేశారు. మిగిలిన 200బ్యాగ్‌లను కట్టవా నిచెరువు గూడౌన్‌కు పంపించారు. విన్నకోట పీఏసీఎస్ కింద ఈ కట్టవానిచెరువు గూడౌన్ నుంచి అందించే ఎరువుల పంపిణీ జరుగుతుంది. కట్టవానిచెరువుతో పాటు చింతల గుంట, తాడిచెర్ల, చినగొన్నూరు, పురిటిపాడు ప్రాంతాల్లోని రైతులకు ఈ ఎరువులను అందించవలసి ఉంది. విన్నకోటతో సహ ఈ చుట్టుపక్కలున్న గ్రామాలకు 150టన్నుల యూరియాకు 60 టన్నులే పంపిణీ జరిగింది. కనీసం మరొక 60టన్నులను విన్నకోట పీఏసీఎస్‌కు దిగుమతి చేస్తే ఇంత యూరియా కొరత ఉండదని అధికారులు చెబుతున్నారు. అరకొరగా ప్రభుత్వం అందిస్తున్న యూరియాతో రైతులు ఇక్కట్లకు గురవుతున్నామని వాపోతున్నారు. అంతంత మాత్రంగా దిగుమతయ్యే యూరియా సరిగా అందక పోవటం తో మహిళా రైతులు సైతం పడిగాపులు పడుతున్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-కంకిపాడు : యనమలకుదురు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ (సిఐటియు అనుబంధం) రెండో మహాసభ గ్రామంలోని శేషమాంబ ఆశ్రమం వద్ద శుక్రవారం జరిగింది. పెనమలూరు మండల కమిటీ అధ్యక్షులు వై సరళ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిఐటియు నాయకులు షేక్ కాసిం మాట్లాడుతూ వర్కర్స్ అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న హెల్త్ అలవెన్స్ 6000, సమ్మె కాల జీతం నాలుగు వేలు, వెంటనే వర్కర్స్ కి చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. భిక్షాలు అధ్యక్షుడిగా, రోజా కార్యదర్శిగా, సత్యనారాయణ సహాయ కార్యదర్శిగా, లక్ష్మీ ఉపాధ్యక్షురాలుగా మొత్తం 21 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం పోరంకిలో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎంఎల్‌ఏ బోడే ప్రసాద్ శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న ఎంఎల్ఏ బోడే ప్రసాద్

పింఛన్లు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలంలో కొత్తగా 137 వితంతు పెన్షన్లు మంజూరు కాగా ప్రజా ప్రతినిధులు అధికారులు కూటమినేతలు గ్రామాలలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, డొక్కు నాగేశ్వరావు ఈవో పీవీ మాధవ్, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 25వ వార్డులో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌లను టిడిపి నాయకులు దారపురెడ్డి మణేశ్వరరావు, దారపురెడ్డి శేషు, కోసూరి అనిల్‌లు అందజేశారు. గుడివాడ రూరల్ మండలంలోని మల్లాయి పాలెంలో పింఛన్లను ఎంపిడివో బివై విష్ణుప్రసాద్, పంచాయితీ కార్యదర్శి కోటయ్య, టిడిపి నాయకులు అందజేశారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు ఎన్టీఆర్ భరోసా పథకం కింద మండలంలో 122 వితంతు కొత్త పెన్షన్లు శుక్రవారం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో ఎజెఎల్ నరసింహారావు, డోకిపర్రు పంచా యతీ సర్పంచ్ గోసాల జ్యోతి ,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లి మండలంలో...



గుడివాడలో...

ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న కెఎస్ లక్ష్మణరావు

ఫొటోలను పరిశీలిస్తున్న అతిథులు

మోటూరు హనుమంతరావు, బొమ్మారెడ్డి చిత్రపటాల వద్ద అతిథుల నివాళి

సభా ప్రాంగణం వద్ద ప్రజాశక్తి బుక్‌హౌస్ పుస్తక ప్రదర్శన



ప్రజానాట్య మండలి కళాకారులు, గాయని లెనిన గేయాలాపన

ఆలపాటి సురేష్‌ను సత్కరిస్తున్న ప్రభీర్ పురకాయస్థ తదితరులు

సత్కారం పొందుతున్న ప్రభీర్ పురకాయస్థ

సత్కారం పొందుతున్న కెఎస్ లక్ష్మణరావు

మాట్లాడుతున్న తెలకపల్లి రవి, నల్లి ధర్మారావు, కెఎస్ లక్ష్మణరావు

మాట్లాడుతున్న ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్

ప్రజాశక్తి పత్రికను చదువుతున్న ఆలపాటి సురేష్

వైభవంగా ఎంహెచ్ అవార్డుల ప్రదానోత్సవం

ప్రజాశక్తి వార్షికోత్సవ, ఉత్తమ జర్నలిస్టుల అవార్డుల ప్రధాన సభ స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో వైభవంగా శుక్రవారం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో సమస్యలపై అనేక కథనాలు రాసిన శ్రీకాకుళం జిల్లా మురియాపుట్టి ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావుకు మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును ప్రముఖ పాత్రికేయులు, న్యూస్ క్లిక్ ప్రధాన సంపాదకులు ప్రభీర్ పుర్కాయస్థ ప్రధానం చేశారు. అలాగే వి.ఆర్.బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపిక అయిన ఎం.శివాజీ (ప్రజాశక్తి బ్యూరో), కోనసీమ జిల్లా రాజోలు ప్రజాశక్తి విలేకరి పి.రాజశేఖర్‌కు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ప్రముఖ జర్నలిస్టులు తెలకపల్లి రవి, నల్లి ధర్మారావు, బి.తులసీదాస్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు. ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్ అధ్యక్షత వహించారు. సభలో అవార్డు గ్రహీతలను చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్చుతరావు పరిచయం చేశారు. జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ సభకు స్వాగతం పలకగా జిల్లా కన్వీనర్ బి.సుధాకిరణ్ వందన సమర్పణ చేశారు. అవార్డుల ప్రధానోత్సం సందర్భంగా ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ అనే అంశంపై న్యూస్ క్లిక్ సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ మోటూరు హనుమంతరావు స్మారకోపన్యాసం చేశారు. పురకాయస్థ ఆంగ్ల ప్రసంగాన్ని ప్రజాశక్తి సంపాదకవర్గ సభ్యులు రాంభూపాల్ తెలుగు అనువాదం చేశారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలకపల్లి రవిని సత్కరిస్తున్న నల్లి ధర్మారావు, కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి రంగవల్లి

సభికులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.